

# కొబ్బరి తోట

**....శేషు....**

అధికార్ల ఉత్తరువు ప్రకారం, గ్రామ నౌకరు ఊరంతా టముకు వేశాడు.

అచ్చయ్యగారు మునసబుగారి దగ్గిరకొచ్చి "ఏం! మునసబూ, ఈ ఏడు వరదలు ముమ్మరంగా వస్తయ్యని టముకు వేయించావు. నిజంగా వస్తయ్యా, డిపార్టుమెంటోళ్ళు హడావిడి జేశారా?" అన్నాడు.

"పెద్దలు కూడా అలా చెప్పిపోతారటండి. ఆ పై కొండల్లో ఎక్కువగా వర్షాలు పడ్డాయ్యట. ఆ నీరంతా మన నదికి దిగుతుందంటండి. చూశారుగా, క్రిందటేడు వరదకి గట్టు గల్లంతవడం, పడవలు మునిగిపోడం, జననష్టం, పంట నష్టం, అంచేత గవర్నమెంటోళ్లు ముందుగా జాగ్రత్తపడమని ఆఫీసర్లుగార్కి చెప్పారట. లంకలూళ్ళోళ్ళందరికీ జాగ్రత్తగా ఉండమని హెచ్చరించమన్నారు డిపార్టుమెంటోళ్లు" అన్నాడు మునసబుగారు.

"ఏం వరదలో ఏమో, మా కొబ్బరితోట క్రిందటేడే కాపు పట్టాల్సింది. ఊరికే కాపట్టలేదు. ఈయేడు బాగుందనుకున్నా. తోటంతా ముప్పుటగా కాపట్టింది. పట్టింది గదా అనుకుంటే దొంగనాయాళ్లు పుచ్చికాయలే తెంపేస్తున్నారు. మిగిల్నయుంటే ఈ వరదలకి, దొంగతనం చెయ్యడం చాతకానోడికి కూడా కుదుర్తది."

"మీ లంకలో సత్యదేవుడే కదండి కాపలాకి వాడుండగానే దొంగతనం జరుగుతోందా?"

"నిజమేనయ్యా, వాడు ఒక్కడూ నలుగురికి సమాధానం చెప్పగల్గినోడే. అయిదు మందొస్తే ఏం చేస్తాడు."

"కొంపతీసి వీడు కూడా దొంగల్లో చేరాడేమో! ఎవరు చూడొచ్చారు."

"మునసబుబుద్ధి పోనిచ్చుకున్నావు గాదయ్యా మొత్తానికి. సత్యదేవుడంటే చాలా నమ్మకమైనోడు. పదిళ్ళనించి నిక్కచ్చిగా నమ్మకంగా వున్నాడు. అది నీకు తెలిసిందేగా. అంత తోటలో ఏమూల ఏం జరిగిందో ఏం తెలుస్తది!

'ఏమో. అంత పెద్ద తోటలుండడం కూడా నష్టమేనండి.'

'పిచ్చోడా. తుఫానులు సముద్రాలకి రాకపోతే మురికిగుంటల కొస్తాయా! లాభమైనా నష్టమయినా ఆ స్థితి కున్నదయ్యా. లేకపోతే దొంగలికి పనేముంటుంది. ఎత్తుకుపోయారోయని రోజాపెడితే వాడెవడుంటాడు!' అన్నాడు అచ్చయ్యగారు నవ్వుతూ.

'సరేలెండి కాని, ఆ సత్యదేవుడిని మకాం, వరదలు తగ్గేవరకు ఏటిగట్టువతికి పెట్టించండి. అన్నట్టు మరచాను ఇనస్పెక్టరుగారింట్లో భారసాలటండి. పెద్దరైతులు కదా మీతో చెప్పమన్నారు.' అన్నాడు మునసబు.

"ఇంక ఏం బావుంది... ఈ ఉద్యోగస్థులతో చచ్చిపోతున్నామయ్యా. ఎన్నిసార్లు, ఎంతమందికి.... ప్రతీయేటా. వద్దంటే వింటేగా! ఆయన భారసాల పరిస్థితులు తెమ్మనకపోతే నేం. ప్రతీయేడూ భారసాలేనా' అని విసుక్కున్నాడు అచ్చయ్యగారు. అంతలో అలా వెళ్తున్న పాలేరుని చూచి—

ఎక్కడికిరా పోతూ వెళ్తున్నది. వరద ఎక్కడిదాకా వొచ్చిందో చూసి, మా లంకకెళ్ళి సత్యదేవుణ్ణి ఇంటికి రమ్మన్నానని చెప్పు ఓయి...మరచిపోకేం' అని పురమాయించాడు. వాడినటు పంపి, 'ఎల్లొస్తా మునసబూ' అంటు లేచాడు.

'ఇనస్పెక్టరుగారి మాట మర్చిపోకండి— లేకపోతే.....'

'అల్లాగే లేవయ్యా, ఏం తప్పుద్ది గనక'

* * *

అచ్చయ్యగారు భోజనానంతరం, చు



## పోటీలో బహుమతి(రూ12) పొందిన కార్టూన్



చిత్రం: డి. మాధవకిశోర్, బందరు.

# ★ కొబ్బరితోట ★

పుట్టించి సహదేవుడికోసం చూస్తూ కూర్చున్నారు.

సహదేవుడు రాగానే 'ఏరా!' అని పలుకరించారు.

'ఏమో, కాదండి మనతోట్లో గోదారి గట్టున ఉన్న చెట్ల కాయలు ఎవరో దింపేశారని చెప్పిందండి మా వాళ్ళు. చూసొచ్చానండి' అన్నాడు.

ఏదవలేకపోయావు ఎన్నిసార్లు చూడ్డం — దొంగెవరో తెలుస్తుందా! తెలిసిన వెంటనే మక్కెలిరగొట్టెయ్య — ఆ పైన చేయించుకుంటాను." అన్నాడు అప్పయ్యగారు.

'తెలిస్తే ఊరుకుంటానా బాబయ్యా. వాడి చిక్కటం లేదండి కొబ్బరికాయ దింపిన సమేనా లేదండి.'

'నువ్వు సరిగ్గా వమువ్రా. వాళ్ళ అంతు తేల్చాలి. ఆ సుబ్బిశెట్టి కొబ్బరితోట్లు లేదు. అయినా చెప్పలేడు భోగట్టా. కర్రపట్టుకు కాసుకుంటే ఎవడూ రాడు కదా. ముందర నీ మకాం ఏటిగట్టువతలి తోటలో పెట్టు. వరద గట్టిగా వచ్చేటట్టుంది — ఆ చిన్నదిలో చెప్పు అక్కడ మోటు పెళ్ళాం పిల్లలను తోలించు. నువ్వు పిల్లని యింటికి తోలెయ్యి' అన్నాడు.

'చిత్తం'. అని సహదేవుడు తన కొంప చేరుకున్నాడు. తన కూతురు లక్ష్మిని పిల్చాడి 'మీయమ్మేదీ' అన్నాడు. 'తోట్లో యిటి కొంప మునిగిపోతుందిట. నూత్తాని కెళ్ళింది' అంది లక్ష్మి. భార్య సత్తెమ్మ తిరిగి వచ్చేగావున, కుండా మండా సర్ది, దూడల్ని, గుంట పిల్లని, యజమాని చెప్పినట్లు వాటి వాటి స్థలాలకు తోలించాడు సహదేవుడు. తన కుటుంబాన్ని తీసుకుని ఏటిగట్టువతలకు మకాం మార్చాడు.

వరద ముమ్మరంగా, ఉధృతంగా వచ్చింది. ఏ క్షణాన ఎక్కడ గట్టుకు గండిపడుతుందో అని ప్రజలంతా భయంతో ఉన్నారు. అప్పయ్యగారు తనసిబ్బందితో వచ్చి, యిసుక బస్తాలు సిద్ధంగా తెప్పించి, గండి ఎక్కడ పడుతుందా అని ఆలోచిస్తున్నారు.

లంకలో కొబ్బరిచెట్లకంగిన అంకులను ఒరసుకుంటూ పరుగిడుతోంది నీరు. చెట్లనన్నింటినీ ముంచెయ్యాలనే ఆశతో కాబోను పైకి క్రిందకు ఎగురుతుంటు ఉరకలు వేస్తోంది నీరు. చెట్లు ఎంతసేపు వాలకుండా ఉంటాయో అని పట్టుదలతో, ప్రతి చెట్టుచుట్టు తిరుగుతోంది నీరు. ఇంతగా పరుగెట్టుతున్నా గుకు కాబోసుఆయాసపడుతున్నట్టు దప్పుడు చేస్తున్నది నీరు. నీటిలో కొట్టుకువచ్చిన కర్రకంప తెచ్చుకుందుకు కొందరు అంత వడిగల నీటిలో చిన్నచిన్న పడవలమీద బయలుదేరారు.

ఇంతలో గట్టుమీద ఒకచోట జనంపోగడి దేనినో చేతులతో చూపించుతూ కంగారుపడుతున్నారు. కొందరు, అది చూచి భయపడి గగ్గోలుపెడుతున్నారు. ఆ చిత్రం చూడ్డానికి అప్పయ్యగారువచ్చి 'ఎవర్రా వాడు' అన్నారు. ఒకవ్యక్తి 'మనిషెవరూ నీటిలో పడలేదండి. ఎక్కడిదో మంచిజాతైనదండీ. ప్రాణాలు కాచుకొందుకు ఆ కొబ్బరి చెట్టెక్కిందండి. మా మంచి తెల్ల తాచండి. రెండు బారలుంటదండి' అన్నాడు.

'వదలకండి. చంపెయ్యండి. ఏలాగో అలా, అని అప్పయ్యగారు అక్కడ నుండి బయటకు తప్పుకున్నారు కంగారుగా.

ఇదే సమయమనుకున్నారు కొందరు. వారు పడవలమీద బయలుదేరారు లంకల్లోకి. పడవ, గట్టు వదలి కొంచందూరం వెళ్ళేటప్పటికి గట్టుమీద జనానికి కనుమరుగైపోయింది చెట్లు ఉండడంచేత.

తరవాత వారు చేతికి అందినంత వరకు ముదురు కొబ్బరికాయలు కోసి పడవలో వేసుకుని, ఏరుదాటి అవతల ఊరికివెళ్ళి, కాయలు సొమ్ము చేసుకుని, తిరిగి వచ్చే సమయంలో నదిలో కొట్టుకువచ్చే కర్రలు చేతికి అందినవన్నీ పడవలో వేసుకుని, పెద్ద మనుషుల్లా యిళ్ళు చేరుకున్నారు.

వరద తగ్గుపట్టింది. తగ్గింది. లంకల్లో కొంపలున్నవాళ్లందరు నెమ్మదిగా తిరిగి వారి వారి మకాములకు చేరుకున్నారు. అప్పయ్యగారూ, సహదేవుడిని వెంటబెట్టుకుని తోటంతా తిరిగి చూశారు. కాయలు పోయిన చెట్లుచూసి నీరుగారిపోయారు. సహదేవుని నానాచివాట్లు పెట్టారు! "చూశావా, తోటలో కాయలు ఈయేడు బాగా కాశాయనుకుంటే, కాయలన్నీ తెంపుకు పోయారు. నువ్వుండీ లేనివాడితో సమానమయ్యావు. నీకు కాపుదల చేతకాకపోతే చెప్పు, నలుగురు మనుషుల్ని సాయం పంపుతా. ఈసారి మళ్ళీ తోట అల్లరయిందా..." అని వెళ్ళిపోయారు.

సహదేవుడికి సహజమయిన కోపం వచ్చింది... ఉక్రోషంతో బయలుదేరాడు ఆ మాటకోసం తిన్నగా సుబ్బిశెట్టి కొట్టు మీదికి వచ్చాడు. కొత్తగా కొన్న కాయలన్నీ తిరగేసి చూశాడు. వాళ్ళ తోటలో కాయల్ని పోలిన కాయలు ఏమీ అక్కడ దొరకలేదు. అయినా అనుమానం తీరలేదు. బాగా లాభాలు గడించండి శెట్టిగారూ' అని కసిగా దీవించి వెళ్ళిపోయాడు.

కేవు దాటాడు. అక్కడనుంచి ఊరికి వెళ్ళాడు. అక్కడ దొంగకాయలు కోసే చిన్న చిన్న కొమ్మల్ని తిరిగాడు. తిన్నగా తిన్నగా ఒక చిన్న కొట్టుమీద సాక్ష్యం కనబడింది. అక్కడ ఓ ఆడమనిషి కూర్చునిఉంది, సహదేవుడు కొబ్బరికాయల్ని చేత్తో పట్టుకుని కోపంగా 'ఎవరమ్మారు నీకు' అని అడిగాడు. ఆ మనిషి, స్వరూపాన్ని చూచిన ఆ ఆడబిడ్డ భయపడి వెంటనే, 'నాగన్న' అనేసింది. ఆ పేరు విన్న సహదేవుడు చరచరా, ఆ దాపునే ఉన్న గూడెంలో నాగన్న యింటికి వెళ్ళాడు. 'రా, మా తోటలో కాయలు నీకు అమ్మడానికి ఎలా వచ్చాయి: ఇలా ఎన్నాళ్ళనుండి చేస్తున్నావు' అన్నాడు కోపంగా.

నాగన్న తిక్కగా, 'నీతో ఏంటి, నీకాయేంటి—నీ కాయలు నాకెందుకు క్కావాలి—నా క్కావాలంటే యింకో తోటల్లేవా. నీ కాయలు నాకెందుకు క్కావాలి అది చెప్పడవూ, నువ్వు నా దగ్గరకు రావడం. సిగ్గులేక ఈ గూడెంలో ఎందుక్కాలెట్టావు?' అన్నాడు నాగన్న.

* * *

సహదేవుడు, తన భార్య సత్తెమ్మతో, తోటలో దొంగతనం చేస్తున్నది నాగన్నే అని చెప్పాడు. సత్తెమ్మ నివ్వెరపోయింది. 'ఆడితో నీకు తగాదా వద్దు' అని అర్ధాంగిగా సలహా చెప్పింది. అయ్యగారికి చెప్పి ఈ తోట కాపుదల వదిలేద్దామన్నది.

'నాగన్నకు బెదిరి పారిపోమంటావా' అన్నాడు సహదేవుడు. నాటినించి చాలా జాగ్రత్తగా ఉంటున్నాడు తోటలో. రాత్రిళ్ళు గస్తీ, పగలు నిద్ర. ఈ సంగతి కనిపెట్టిన నాగన్న పట్టపగలే తోటలో దొంగతనం జరిపాడు. అచ్చయ్యగారు వచ్చి చెట్టుకాయలు మళ్ళీ మాయమయ్యాయనేసరికి సహదేవుడు ఆ వైనం కొనక్కోలేక పోయాడు. సహదేవుడికి పట్టరానికోపం వచ్చింది. యజమానిమీదకాదు. నాగన్నమీద. యజమానిని సాగనంపాడు, వెంటనే కేవు దాటాడు. నాగన్న యింటికి వెళ్ళాడు.

'నాగన్నా' అని పెద్దకేక పెట్టాడు.

అమాయకుడిలా నాగన్న వచ్చాడు.

'నువ్వు చెప్పినమాట వినవ్రటా. మళ్ళీ తోటలో కాలెలా పెట్టావు' అని చెయ్యి పైకెత్తేలోపున పదిమందివచ్చి సహదేవుడిని పట్టుకున్నారు.

నాగన్న నవ్వుతూ 'ఎలా వచ్చావని నన్నడగటమేటోసి. పిల్లి వసిగి గంట కడతావా. నువ్వు కళ్ళు తెరచుకుని నిదరోతుంటే నే కాయలు తెచ్చుకున్నా అంతే' అన్నాడు.

'అంటే నువ్వు పెద్ద ఆలోచనలోనే ఉన్నానన్నమాట. ఈసారి మళ్ళీ తోటలోకి వచ్చావా'— అంటూ, పులిలా పది మందిని విదిలించుకుని నాగన్ననీ—పిల్లి పోటితో ఎలుక పిల్లని కుంజినట్లు—కుంజి పారేశాడు సహదేవుడు. ఏం చేయబోతాడో అన్న భయంతో పదిమంది వెర్రి నాశ్శైనాయి పిచ్చిబలంతో సహదేవుని రెక్కలు విరిచి పట్టుకున్నారు.

నాగన్న శరీరాన్ని కూడ తీసుకుని, ఏకీలుకాకీలు జాగ్రత్తగానే ఉన్నాయని రూఢ చేసుకుని, తనవాళ్ళు పది మంది ఉన్నారనే ధీమాతో ముందుకొచ్చి 'పోరా ఎదవా నువ్వు చేసేదేటి నీకు తోటకాపలా యేటి. పెద్దరోగుడిలా మా గూడెం వచ్చావు. అల్లాగే పోయి మీకామందు దూపెల్లి కాచుకో. పో' అని సాచి లెంపకాయకొట్టాడు.

పులిలాంటి సహదేవుడు ఆ పరిస్థితిలో ఏమీ చేయలేక దెబ్బ తిన్న పులిలా యింటికి చేరుకున్నాడు. మరునాడు ఊళ్ళోకెళ్ళి అచ్చయ్యగారికి ఈ విషయం చెప్పాలనుకున్నాడు. వెళ్ళాడు. యజమానిని చూచి ఏదో చెప్పాలనుకున్నాడు. ఎందుచేతనో చెప్పడానికి మనస్సు ఒప్పలేదు. అసలు విషయం మాని మిగతా విషయాలు మాట్లాడారు. లంకలో యిటికాము ఎప్పుడు తీయిస్తారని అడిగాడు. అచ్చయ్యగారు 'మద్దాం' అన్నారు. తోటపనివారితో ఏదో మాట్లాడి తన యింటికి చేరుకున్నాడు.

మర్నాడు ఉదయమే తన తోటలో, నలుగురితో ఉన్న నాగన్నను చూచి సహదేవుడు కస్సుమన్నాడు.

'నేను చెయ్యాల్సినపని నువ్వు చేస్తున్నావేటి' అన్నాడు నాగన్న. సహదేవుడు కోపంతో యింట్లోకి చరుగున వెళ్ళి దుడ్డుకర్ర తీయబోయాడు. సత్తెమ్మ అడ్డుపడింది. అడ్డు తొలగించుకుని ఒక్క దూకున బయట పడ్డాడు. 'మళ్ళీ తోటలో ఎందుకు కాలెట్టావురా' అంటూ దుడ్డుకర్రతో నాగన్నను ఒక్కటి మోదబోయాడు. నాగన్నతో ఉన్న నలుగురూ ఏకగ్రీవంగా ఒక్కుమ్మడిని కర్రలెత్తి సహదేవుడి కర్రను ఢీకొట్టారు.


'అయ్యో దేముడోయి. చంపేస్తుండ్రోయి' అని సత్తెమ్మ ఎలుగెత్తి ఏడుపు లంకించుకుంది. పిల్లలమ్మ ఆ గగ్గోలు చూచి కావురుమంది.

నాగన్న పొందాగా ముందుకొచ్చి 'ఇప్పుడు కొట్లాటకిరాలేదు. పిల్లమొగం చూచి తగ్గుతున్నా. కాని మరోమాట. రేపు అమాసినాడు తోటకి కన్నం వేస్తా, కాపలా జాగర్తగా కాయిమరి' అన్నాడు.

నాగన్న తిరుగుముఖం పట్టాడు. చురుకు పాలున్న ఆసామి ఒకడు ఎదురై 'ఇప్పుడెందుకు వదిలేశావహే' అన్నాడు. 'నిజ్జ్వ నీలాటోడ్డో అయితే అప్పుడే కుత్తిగ్గొట్టేవోణ్ణి. కాని సహదేవుడు మామూలోడుకాడు. ఆడు నిజంగా కోపమొచ్చి కర్రపట్టాడంటే మనకి ఇంకో ఇంతమందికి తుక్కురేగ్గొడతాడు... సర్లే. దానికి వుపాయం ఆలోచించాంగా!" అన్నాడు నాగన్న సాలోచనగా.

భార్యపోరగా సహదేవుడు తన జాగర్త కోసం ఊళ్ళోకి వెళ్ళాడు. అచ్చయ్యగారికి ఈ జరగబోయే దొంగతనంగూర్చి చెప్పాలనుకున్నాడు. కాని ఆయన్ని చూడగానే సహ


# మీరు తెలుసుకోవటం మంచిది




దాంపత్య సుఖాలు అనుభవించుచు కూడా, అపరిమిత మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు, కనిపెట్టిన, నవీనమైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగుపుస్తకంలో వున్నాయి. అవసరం లేనప్పుడు గర్భం రాకుండాచేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అవసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఏ. గారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వె. రూ. 2.50 పోస్టుఖర్చులు ఉచితం [illegible] విజ్ఞానకం, 88, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడా ఒక పుస్తకం వెంటనే వి. పీ. పోస్టుద్వారా పంపబడును.

# ★ కొబ్బరితోట ★

దేవుడికి వెయ్యేనుగుల బలం వచ్చింది. ఈ చిన్న విషయం, యజమానికి చెప్పటం ఎందుకని అనుకున్నాడు. అయ్యగారి దగ్గిర సెలవు పుచ్చుకున్నాడు. అలాగే ఏదో ఆలోచించు కుంటూ, కర్రకి, చేత్తో మెరుగు పెడు తున్నాడు. తన కాళ్లు అనుకోకుండా ఊళ్లో తోటలోకి వెళ్లాయి. ఎదురుగుండా ఆతోట కాపరి మారీచు వచ్చాడు.

సహదేవుడు అనుకోకుండా, ఆలోచించ కుండా "సాయం వస్తావంట్రా" అని అడి గాడు. ఎందుకని అడగనైనా అడగకుండా వస్తానన్నాడు మారీచు. ఉభయులూ కలిసి కొంచందూరంలో వున్న గూడెం వెళ్లారు.

ఓ గుడిసె ముందు నిలచి "బలరాముడూ" అని పిలిచాడు. "ఏటన్నా సంగతీ" అంటు బలరాముడు బయటకొచ్చాడు. "నాకు తోడొస్తావంట్రా" అన్నాడు సహదేవుడు. 'ఎందుకు? ఎక్కడికి?' అన్న ప్రశ్నలు వచ్చాయి బలరాముడి నోటివెంట. 'లంకలో కొబ్బరితోట అల్లరవుతోందిరా. దొంగలు చెప్పి కన్నమేస్తారంట. మా అయ్యగారిక్కి ఈ సంగతి తెల్దు. దొంగల్ని పట్టాలి వస్తావా మరి' అన్నాడు సహదేవుడు. సరేనని కర్ర భుజంమీద వేసుకుని బయలుదేరాడు. ముగ్గురూ లంకలో సహదేవుని కొంపకి చేరు కున్నారు.

సత్తాలు వాళ్లకి యిష్టంవచ్చిన కూరవండి సుష్టుపూర్తిగా భోజనం పెట్టింది. చీకటిపడు తోంది. ముగ్గురూ చుట్టలు అంటించారు. కర్రలు పుచ్చుకున్నారు.

తోటంతా కలియదిరిగారు. తోటంతా తిరిగేసరకు, చీకటి దట్టంగా కమ్ముకుంది. నిశ్శబ్దం అంతటా కమ్ముకుంది. నదిలో చేపలు ఎగిరిపడుతున్న చప్పుళ్లు నిశ్శబ్దంలో పడి బళక్ బళక్ మంటున్నాయి. క్రమంగా ఆవేగంతో రొజపెడుతోంది. అది ఏదో అలికిడున్నట్లు ఒక్కొక్కసారి ఆగి మరీ రొజపెడుతోంది. నది ఒడ్డున పొదల్లో నక్కలు సత్తాలు గుండెల్లో భయాలలా భయంకరంగా అరు స్తున్నాయి.

అంత పెద్దతోటకి, ఈ ముగ్గురే మానవ సంచారం. మిణుగురుపురుగులు వాటికి చేత నయినంత సహాయం చేస్తున్నాయి. పైన చుక్కలవెలుగు కనిపిస్తున్నది. ఆ తోటలో తిరగడం అలవాటులేని, మారీచూ బలరా ముడూ తడబడి తప్పటడుగులు వేస్తున్నారు. ఆ సమయాన బలరాముడు ఒక ఆలో చన చెప్పాడు: 'ముగ్గురం ఒకచోట కూర్చుం దాం' అన్నాడు.

'ఏడిచినట్టుంది. పడుకుందామన్నావు కాదు. నే చెప్పేది వినండి. ముగ్గురం మూడుపక్కలకీ పోదాం. ఎవరికైనా అలికిడి తగిలిందా, ఓ కేకేద్దాం. ఆ కేకేసినోడి దగ్గ రకి మిగతావోళ్లు లగెత్తొచ్చు. సరేనా?' అన్నాడు మారీచు.

'నివ్వు నిశాచరుడివిరా' అని విసుక్కు న్నాడు బలరాముడు.

సరేనని ఒకరిని ఈతపొద చాటున, మరొకరిని కంచిపొదచాటునా ఉంచి, సహదేవుడు యిటికాను కాళ్లదగ్గిర పొంచి కూర్చున్నాడు.

ముగ్గురూ, ఝాముఝాముకి కోడికూతలు వింటున్నారు. మూడుఝాములు లెక్క పెట్టుకున్నారు. ఆ సమయాన దూరంగా ఎదో కదలిన అలికిడయింది. వెంటనే సహ దేవుడు ఓ పొలికేక పెట్టి ఆ అలికిడివచ్చిన దిశగా పరుగెత్తాడు. మారీచు, బలరాముడు ఒక్క ఉరకలో సహదేవుడిని చేరుకున్నారు చూస్తే ఒకపంది పరుగెత్తింది. అంతా అనుమానమేరా అన్నాడు బలరాముడు. ఆ రోజున, అనుకున్నవాళ్లు ఇక రారనుకుని యింటికిపోయి పడుకుందామని బయలుదేర బోయాడు సహదేవుడు, ఇంతలో ఒక మూల దభీమని చప్పుడయింది. కొబ్బరికాయ చప్పుడన్నాడు మారీచు.

ఒక్కక్షణంలో ముగ్గురు ఆ కాయపడ్డ చెట్టుదగ్గరకు చేరుకున్నారు. చెట్టుక్రింద రెండు కొబ్బరి గెలలున్నాయి. ఇంకో గెల తాడుకి వేలాడుతోంది. చెట్టు ఎక్కిన వ్యక్తి దిగేవరకు ఊరుకున్నారు. ఆ చెట్టుమీద వ్యక్తి సగం చెట్టుదిగి క్రింద ఎవరో ఉన్నట్లు పసిగట్టి, అక్కడనుండి, కత్తి క్రిందకు విసి రాడు. ఆ కత్తి బలరాముడిమీద పడింది. భుజంకు మెడకు మధ్యస్తంగా ప్రయాణం సాగించిన కత్తి, తలనొకప్రక్కకు భుజం మరొకప్రక్కకు వేలాడవేయించింది. బల రాముడు 'అబ్బా' అని నేలవాలాడు. అది చూచిన సహదేవుడు మూడంగలలో చెట్టెక్కి, చెట్టుమీదనున్న వ్యక్తిని ఒక చేత్తో క్రిందకువిసిరాడు. ఆపడ్డవ్యక్తి ముద్దయి 'రంపెల్లో' యనిఅరిచాడు. ఆ చీకటిలోపుగా మారీచు తన కర్రకు పనిచెప్పి ఆ వ్యక్తిని మరి లేవకుండా చేశాడు. ఆ కేక


అందమునకు - ఆకర్షణకు - సరియైన ధరకు
ప్రఖ్యాతి గాంచిన "శాంసన్సు" దుస్తులనే అడగండి.

రిజిస్టర్డు SAMSONS DRESSES ట్రేడ్ మార్కు

సంక్రాంతికి అన్ని క్లాత్ వర్తకముల
దగ్గరలోని డీలరువద్ద చూడండి.

వ్యాపార వర్తకులకు :— గొల్లపూడి బ్రదర్సు
సత్యనారాయణపురం : : విజయవాడ-2.



## చదవాలి-సుఖపడాలి

దాంపత్య జీవితంలో బలహీనులయి, నాశనమయ్యేవారి నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న కొన్ని అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒకవంతు ధాతువుకు 80 వంతుల రక్తం నష్టమవుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, బీజాల వదులువల్ల ఫలితాలు, వాటిలో నొప్పులవల్ల, దుష్ట వరిబీజాలు, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి కనుగొన్న మార్గాలు, కుటుంబ నియంత్రణమార్గాలు, యింకా మీ జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అన్ని సంగతులు, "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో వున్నాయి. వెల రు. 3-50. పోస్టు ఖర్చు ఉచితం. ఇవి క్రిందిచోటే దొరుకును. 'దేశసేవ ప్రచురణలు, అశోకనగరు. ఏలూరు, ఆంధ్రరాష్ట్ర వి. పి. పోస్టుద్వారామాత్రమే పంపబడును.

విసిన వాళ్ళు ఇంకో పది మంది ఆ స్థలానికి వచ్చి పడ్డారు. వారందరు వారివారికి తోచిన ఆయుధాలు పట్టుకున్నారు. మారీచు తన బలమైన కర్రతో పది మందిని ఎదుర్కొన్నాడు. సహదేవుడు కంగారుగా చెట్టుదిగి తన కర్రను అందుకుందుకు ఒంగి తడుముతున్నాడు. వెనుకపాటే, అదురుపాటుగా సహదేవుని నడ్డిలో బలంగా ఒక బల్లెం గుచ్చుకుంది. ఊహుం! అనుకుంటు బాధను ఓర్చుకుని, అదే బల్లాన్ని తన నడ్డినుండితీసి, కారే నెత్తురును లెక్క చెయ్యక, దాంతో పోరు మొదలెట్టాడు మారీచుకి ఆసరాగా. వీరిద్దరి ధాటికి ఆగలేక ఆ పది మంది ధైర్యంగా వెనక్కు నడవసాగారు. వారిని వెనక్కు తరమాలనే ఆవేశంతో అదురుపాటున బల్లెంతో పొడిచార వేరోషంతో, మారీచు, సహదేవులు వారిని తరిమి తరిమి కొట్టుతున్నారు. 'ఆ పారిపోతారేంట్రా. ఇద్దరిని పదిమంది కొట్టలేరట్రా. వీరికి వయ్యాలు' అన్నాడు ఒకడు. ఆ మాటలు నాగన్నవని గుర్తించాడు సహదేవుడు. 'నువ్వు వచ్చావట్రా' అని ఆగాడు సహదేవుడు. ఆగిందె తడవుగా ఆ పదిమంది పుంజుకున్నారు. తిరిగి పోరాటంలో మారీచుకి, సహదేవుడికి చాలా గాయాలు తగిలాయి. సహదేవుడికి బల్లెంపోటుచే పడ్డ గాయం విపరీతంగా బాధపెడుతోంది. ఇరువురు బాగా అలసిపోయారు. మారీచు చేతిలోకర్ర ఎగుటవాడ్ని కొట్టగలిగినదే కాని, గాయపరచలేదు. ఎవరో మారీచు కాళ్ళమీద కత్తితో గట్టిగా కొట్టారు. ఆదెబ్బకి మారీచు శరీరంనుండి కాళ్ళు వేరై పోయాయి. మారీచు నేల కూలాడు. మరి కొందరు, కసితీర పడిన మారీచు శరీరాన్ని తూట్లు తూట్లుగా పొడిచాడు. మారీచు పడగానే సహదేవుడు ఒక్కడైనాడు. ఎదుట పదిమంది ఒక్కపెట్టున సహదేవుని మీద దూకారు. సహదేవుని బల్లెం కొందరి చేతులు తెగగొట్టింది. కొందరిని నిలువునా చీల్చింది. కాని ప్రయోజనం లేకపోయింది. నాగన్న ఈటెతో సహదేవుని పొడిచాడు. ఈటె పైకిలాగాడు. ఆ ఈటె సహదేవుని ప్రేవులు బయటకు తీసుకు వచ్చింది.

'అరి చివరకి కసితీర్చుకున్నావట్రా' అని సహదేవుడు నేలకు ఒరగబోతూ, తన బల్లాన్ని ఆసరాగా, గట్టిగా పట్టుకున్నాడు. తన కక్ష తీరిందనే ఆవేశంతో కసితీరా పొడవాలని గట్టిగా ఊపిరి పీల్చి రెండు చేతులతో ఈటె పైకెత్తి, సహదేవుని శరీరంలో దించాడు నాగన్న. సహదేవుని చేతిలో ఉన్న బల్లెం, ఆవేశంతో ఉన్న నాగన్న గుండెల్లో పొడుచుకుంది. ఆపోటుకి అబ్బా! అని ముంగుడు పడ్డాడు. ఒకరిమీద ఒకరు కక్షలు తీర్చుకున్నందుకు యిరువురు ఒకే

*ప్రేమ కవిత*

# వెన్నెలంత మధురము

వెన్నెలొలుకు రాత్రుల
వన్నెలాడి రమ్మిటు!
వలపులొలుకు పలుకుల
చెలియ! చేర రమ్మిటు.

చందమామ పూచెను,
పిల్లగాలి వీచెను,
వెన్నెలిపుడు గాచెను,
మదిని కోర్కె దోచెను.

విశాల విశ్వవీథిలో
భావనాసమాధిలో
యుష్మదానానాంబుజ
ధ్యానమేగదే చెలి!

అణువు నణువు గూడియే
విశ్వమంత నేర్పడే!
సంయోగము లేనిదే
మనుష్మది లేదులే.

[illegible] నొకటి గూడినపుడె
విశ్వమందు చలనము!
నేను నీవు గూడినపుడె
వెన్నెలంత మధురము!

కె. ఎస్. ఎస్. నారాయణమూర్తి

సమయాన తృప్తిగా ప్రాణాలు వదిలారు. పీడవదిలిందని మిగిలినజనం జారుకున్నారు.

తెల్లవారింది. భర్త తెల్లవారినా యింటికి రాలేదని సత్తాలు తోటలోకి బయలుదేరింది. తోటమూల నెత్తురులో మునిగియున్న సవాలను చూచి బోరుమని ఏడుస్తోంది. ఈవార్త ఆనోట ఆనోట, ఊళ్ళో పెద్దలకందింది. అచ్చయ్యగారు, ఊరపెద్దలు, మునసబుగారు తోటలోకి వచ్చారు. 'ఖూనీలు' అన్నారు మునసబుగారు.

'బకీరు పంపవయ్యా' అన్నారు అచ్చయ్యగారు.

గ్రామ నౌకరుకిచ్చి పంపిన బకీరు పోలీసు యినస్పెక్టరుకి అందింది. ఆయన వెంటనే పరివారం, ఆయుధాల సమేతంగా ఖూనీలు జరిగిన చోటుకి వచ్చారు.

"అంతా అయిపోయింది బాబయ్యగారోయి. ఆవాగుడు కసితీర్చుకున్నాడు, అని గుండెలు బాదుకుంటు ఏడుస్తోంది సత్తాలు. లక్ష్మి నాన్నా నాన్నా అంటు వెక్కి వెక్కి ఏడుస్తోంది. అచ్చయ్యగారు వాళ్ళని ఊరడించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇనస్పెక్టరుగారు 'ఆ నాగన్నెవరు? ఎల్లా జరిగింది?' అని ఏవేవో ప్రశ్నలు అడుగుతున్నారు.

'ఎల్లా జరిగిందోవిటండోయి. చూత్తుండారుగా, పోరి నా దేముడోయి' అని ఏడుస్తోంది సత్తాలు. ఏడుపు కొంచెం ఆపుకుంటు అసలుసంగతి చెబుతా వినండి అని మొదలెట్టింది. 'నా మొదటి మనువు నాగన్నండి ఆప్పిల్ల ఆడికూతురేనండి. ఆడు చెడ్డతిరుగుళ్ళు తిరిగి నన్ను చాలాబాధపెట్టేవోడండి. లచ్చి నెల్లపిల్లపుడు సహదేవుడు నన్ను చూచాడండి. నాగన్న పెట్టేబాధలు మాచాడం నాతో వచ్చెయ్యమన్నాడండి. నాకు యి మయిందండి. నేను మారుమనువుకి వచ్చాను. అప్పటినుంచి సుఖంగా రోజులు గడుస్తున్నాయండి. ఓనాడు ఏంబుద్దిపుట్టిం కాని, లచ్చినిమ్మని నాగన్న తగవు పెట్టాడండి. పిల్లని నేనివ్వలేను. సహదేవు పిల్లని తనకూతురులాగె చూచుకుంటున్నాడండి. నీ అంతు తేలుత్తానని ఎల్లిపోయాడండి. నాగన్న అన్నంత పనిచేసాడు. మేం పడేళ్ళయిందండ అచ్చయ్యగారి లోకివచ్చి. నాగన్న ఇక్కడికివచ్చి అ చేసే ఒడండి' అని చెప్పి ఏడుస్తూ యిం వెళ్ళింది.

'ఏం మునసబు మనం చెయ్యాల్సిందేమన్నా ఉందా?' అన్నారు అచ్చయ్యగారు.

మునసబుగారు 'చిత్తం' అన్నారు.